గౌరవనీయ న్యాయమూర్తి డా. జి.రాధారాణి

కంటెప్ట్ కేసు నెంబరు.826/2021

ఉత్తర్వు

ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ఎ–1 పైన లుక్ అవుట్ (ఎల్.ఓ.సి.) సర్క్యులర్ మరియు ఎ1,ఎ2ల పైన నాన్ బెయిలబుల్ వారెంట్ల (ఎన్.బి.డబ్ల్యులు) జారీ చేయడం అర్నేష్ కుమార్ వర్సెస్ స్టేట్ ఆఫ్ బిహార్ (2014(8) యస్.సి.సి.273) కేసులో గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును దోష స్థాపితులు (కంటెప్ట్ నర్స్) మూర్ఖంగా, ఉద్దేశపూర్వక అవిధేయతతో ఉల్లంఘించినందున కోర్టు ధిక్కరణ చట్టం 1971, సెక్షన్లు 10 నుండి 12 కింద శాసనాన్ని అనుసరించి సముచిత జైలు శిక్ష, జరిమానా విధించాల్సిందిగా అభ్యర్థిస్తూ హైదరాబాద్ లోని జూబ్లీ హిల్స్ పోలీసు స్టేషన్ లోని క్రైమ్ నెంబరు.488/2020లో పిటిషనరులు– ఎ1, ఎ2 ఈ ధిక్కరణ కేసును దాఖలు చేశారు.

2. పిటిషనరులు వెల్లడించిన వివరాల ప్రకారం, క్లుప్తంగా... పిటిషనరులు హైదరాబాద్ లోని జూబ్లీ హిల్స్ పోలీసు స్టేషన్ లో వరకట్న నిషేధ చట్టం (సంక్షిప్తంగా 'డిపి చట్టం') లోని సెక్షన్లు 3,4 మరియు ఆయుధ చట్టంలోని సెక్షన్ 30 కింద నేరాలకు గాను భారతీయ శిక్షాస్మృతి (ఐపిసి) సెక్షన్లు 498–ఎ, 506 కింద రిజిస్టర్ కాబడిన నేరాలకు గాను నమోదైన క్రైమ్ నెంబరు.488/2020లో పిటిషనరులు ఎ1 మరియు ఎ2 గా పేర్కొన్నబడ్డారు. 1వ పిటిషనరు మరియు ఫిర్యాదిదారు శ్రీమతి సుమన పరుచూరి 25–06–2011న రిజిస్టర్ మ్యారేజ్ చేసుకున్నారు. వాళ్లిద్దరికి ఇది రెండో వివాహం వాళ్లిద్దరికి

సదరు వివాహబంధం ద్వారా వారికి పిల్లలు కలగలేదన్న విషయం అటుంచితే వాళ్ల వైవాహిక బంధం కూడా అన్యోన్యంగా సాగకపోగా సాధ్యం కాని రీతిలో

పూర్తిగా విచ్ఛిన్నమైంది దాంతో వాళ్లు 2014 జూలై నుంచి విడిగా జీవిస్తున్నారు. ఫిర్యాదిదారు తన సోదరుడు, మరి కొందరితో కలసి బెంగుళూరులోని 1వ పిటిషనరు ఆస్తిలోకి అక్రమంగా చొరబాటుయత్నం చేయగా 1వ పిటిషనరు క్రిమినల్ ఫిర్యాదుతోపాటు నిషేధాజ్ఞ (ఇంజక్షన్) కోరుతూ బెంగుళూరు రూరల్ మూడో అదనపు సివిల్ జడ్జి కోర్టులో 09-04-2015న సివిల్ దావా ఓ.యస్. నెంబరు.499/2015 దాఖలు చేశారు. అయితే, ఆ కేసులో నిర్ణయం వెలువడాల్సి ఉంది. బ్యాంకాక్ లో ఇండియా తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న జూనియర్ ప్రపంచ ఛాంపియన్ అయిన తన కుమార్తె కుమారి జక్కా వైష్ణవి (మొదటి భార్య సంతానం) స్పోర్ట్స్ కెరీర్ కు దోహద పడేందుకు 1వ పిటిషనరు తన తల్లి కూతురుతోపాటు 2016 ఫిబ్రవరిలో థాయిలాండ్ కు మకాం మార్చారు. ఓ.యస్. నెంబరు. 499/2015లో క్రాస్ ఎగ్జామినేషన్ నిమిత్తం 1వ పిటిషనరు భారత దేశానికి తిరిగి వస్తాదనే అంచనాతో హైదరాబాదులో నివసిస్తున్న ఫిర్యాది దారు కుట్ర పూరితంగా పిటిషనరులు 1 మరియు 2 ఇంకా 1వ పిటిషనరు వితంతు మరదలు (1వ పిటిషనరుని దివంగత సోదరుడి భార్య) హైదరాబాద్ జూబ్లీ హిల్స్ పోలీసు స్టేషన్ లో క్రిమినల్ కంప్లయింట్ ఇచ్చింది. భారతీయ శిక్షాస్మృతి సెక్షన్లు 406, 420 మరియు 120-బి కింద 14-11-2019న ఆ కంప్లైంట్ క్రైమ్ నెంబరు. 742/2019గా నమోదైంది. పిటిషనరులకు గాని లేక 1వ పిటిషనరు వితంతు మరదలుకు గాని గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానం అర్నేష్ కుమార్ వర్సెస్ స్టేట్ ఆఫ్ బిహార్ (2014 (8) యస్.సి.సి.273) కేసులో సూచించిన మార్గదర్శకాలను ఉల్లంఘిస్తూ ఆ కేసులో కూడా నోటీసులు ఇవ్వలేదు. పైన పేర్కొన్న ప్రథమ సమాచార నివేదిక (ఎఫ్ఐఆర్) నెంబరు.742/2019 గురించి తెలిసిన తర్వాత పిటిషనరులు దానిని కొట్టి వేయాల్సిందిగా అభ్యర్థిస్తూ ఈ కోర్టులో క్రిమినల్ పిటిషన్ నెంబరు. 8023/2019 దాఖలు చేశారు.

పిటిషనరులకు బద్రత కల్పిస్తూ ఈ కోర్టు ఆ కేసులో తదుపరి ప్రొసీడింగులన్నీ నిలిపివేత (స్టే) చేస్తూ 10-12-2019 న ఆదేశాలు జారీ చేసింది. ఆ తర్వాత హైదరాబాద్ వెస్ట్ జోన్ డిసిపి (దోష స్థాపితులు- కంటెంనార్1) 1వ పిటిషన్ దారుకు వ్యతిరేకంగా ఎఫ్ఐఆర్ నెంబరు. 742/2019 నమోదు చేసిన వారంలోగా ఎల్.ఓ.సి. జారీ చేశారు. ఈ విషయాన్ని పోలీసులే క్రిమినల్ పిటిషన్ నంబరు.8023/2019లో దాఖలైన కౌంటర్ పేర్కొనడంలో పిటిషనరులకు ఆ విషయం తెలిసింది. 28-12-2019న పిటిషనరులు రాష్ట్ర సమాచార హక్కు చట్టం కింద 1వ పిటిషనరు పైన జారీ చేసిన ఎల్.ఓ.సి సమాచారం కోరుతూ దరఖాస్తు పంపించారు. అయితే, ఆ దరఖాస్తుకు సమాధానంగా 27-01-2020న జూబ్లీ హిల్స్ పోలీసులు క్రైమ్ నెంబరు.742/2019 లో పిటిషనరుల పైన ఎటువంటి ఎల్.ఓ.సీ జారీ చేయలేదని పేర్కొన్నారు. క్రిమినల్ పిటిషన్ నంబరు.8023/2019 లో పోలీసులు కోర్టులో దాఖలు చేసిన కౌంటర్ అఫిడవిట్ లో పోలీసులు చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర సమాచార హక్కు చట్టం దరఖాస్తుకు ఇచ్చిన సమాధానానికి పూర్తిభిన్నంగా ఉంది. కుట్రలు ఫన్నినప్పటి నుంచి వెస్ట్ జోన్ పోలీసు అధికారులు ఫిర్యాదుదారునితో కుమ్మక్కై అనుకున్న విధంగా విజయవంతం కాలేకపోయారు, మరియు సంవత్సరం తర్వాత, ఫిర్యాది దారు వెస్ట్ జోన్ పోలీసు అధికారులతో కుమ్మక్కై 07-10-2020న క్రైమ్ నెంబరు.488/2020 ద్వారా పిటిషనరుపై అమిత మరియు వివరించలేని ఆలస్యంతో తప్పుడు ఫిర్యాదును దాఖలు చేశారు. ఇది క్రైమ్ నెంబరు.742/2019ను పైకి రానీయకుండా తొక్కిపెట్టి శాసన ప్రక్రియను పూర్తిగా దుర్వినియోగ పరిచనట్లుగా స్పష్టమవుతోంది. జూబ్లీ హిల్స్ పోలీసులు క్రైమ్ నెంబరు.488/2020లో పిటిషనరులకు ఎలాంటి నోటీసులు జారీ చేయలేదు సరికదా దాన్ని రహస్యంగా ఉంచారు/ చాపచుట్టేశారు.

2.2 ఈలోగా, ఎఫ్ఐఆర్ నెంబరు.742/2019లో తదుపరి దర్యాప్తు జరపాలని ఈ కోర్టు పోలీసులను ఆదేశిస్తూ 21-12-2020న క్రిమినల్ పిటిషన్ నెంబరు.8023/2019 పరిష్కరించిందని పిటిషనరులు వెల్లడించారు. అందువల్ల, క్రైమ్ నెంబరు.742/2019ను కొట్టివేయాల్సిందిగా కోరుతూ పిటిషనరులు గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానం క్రైమ్ నెం.742/2019లో తదుపరి ప్రొసీడింగులు నిలిపివేత (స్టే) ఆదేశాలు జారీ చేసింది. సదరు పిటిషన్ లో పేర్కొన్న మెమో ఆఫ్ పార్టీస్ లో పిటిషనరులు బ్యాంకాక్, థాయిలాండ్ లో నివసిస్తూన్నట్లుగా వాస్తవ సమాచారాన్ని స్పష్టంగా పేర్కొన్నారు. అందువల్ల, పిటిషనరులు ఎక్కడున్నారన్న విషయం దోశస్థాపితులకు (కంటెంనార్స్) స్పష్టంగా తెలుసు. ఉద్దేశపూరక దురుద్దేశంతో, జూబ్లీ హిల్స్ పోలీసు అధికారులు విద్వేష పూరిత ప్రాసిక్యూషన్ ప్రారంభించడం వల్ల, పిటిషనరులు న్యాయం కోరుతూ బలవంతాన ఈ కోర్టులో పలు పిటిషన్లు దాఖలు చేయాల్సి వచ్చింది. తను జూబ్లీ హిల్స్ పోలీసు స్టేషన్ కస్టడీలో ఉంచిన లైసెన్స్ కలిగిన తన ఆయుధం కనిపించకపోదానికి సంబంధించి సిబిఐ విచారణకు పిటిషనరు ఆదేశించాల్సిందిగా పిటిషనరు డబ్ల్యు.పి.నెంబరు.22698/2020 దాఖలు చేశారు. పిటిషనరులకు వ్యతిరేకంగా నమోదు చేసిన ప్రథమ సమాచార నివేదిక (ఎఫ్ఐఆర్)ల జాబితాను సమర్పించాలని దోష స్థాపితులను (కంటెంనార్స్) ఆదేశించాలని 1వ, 2వ పిటిషనరులు డబ్ల్యు.పి.నెంబరు.24329/2020 దాఖలు చేశారు. పిటిషనరులిద్దరూ బ్యాంకాక్ లో నివసిస్తున్నట్లు చిరునామాలో స్పష్టంగా పేర్కొన్నారు. సదరు రిట్ పిటిషనరు ఈ కోర్టు 19-02-2021న పరిష్కరించింది. ఫిబ్రవరి 8వ తేదీన జూబ్లీ హిల్స్ పోలీసు స్టేషన్ సబ్ ఇన్స్ స్పెక్టర్ ఆ రిట్ పిటిషన్ లో 08-02-2021న దాఖలు చేసిన కౌంటర్ అఫిడవిట్ ద్వారా మాత్రమే పిటిషనరులకు

ప్రధమ సమాచార నివేదిక (ఎఫ్ఐఆర్) నెంబరు.488/2020 నమోదయినట్లుగా తెలిసింది. పిటిషనరులు శాసన ప్రక్రియ నుండి పరారీ అయినట్లు చెప్పడానికి లేదు, ఎందుకంటే వారు ఈ కోర్టు ముందు యధావిధిగా పవర్ ఆఫ్ అటార్నీ ద్వారా ప్రాతి నిధ్యం వహించడమే కాక ఈ కోర్టు న్యాయవాది కూడా ఉన్నారు. పైన పేర్కొన్న ప్రధమ సమాచార నివేదికలకు (ఎఫ్ఐఆర్ లు ) సంబంధించి పిటిషనరులకు గాని లేదా అటార్నీకి గాని లేదా ఈ కోర్టు అడ్వకేట్-ఆన్ – రికార్డుకు గాని దోష స్థాపితులు (కంటెంనార్స్) ఎటువంటి నోటీసు జారీ చేయలేదు. వెస్ట్ జోన్ పోలీసులు ప్రధమ సమాచార నివేదిక (ఎఫ్ఐఆర్)లో అవలంభించిన దుష్ప్రవర్తన తో నోటీసును ఉద్దేశపూర్వకంగా హైదరాబాద్ లోని జూబ్లీ హిల్స్ చిరునామాకు తాము నమోదు చేసిన తప్పుడు కేసులో దోష స్థాపితులు (కంటెంనార్స్) పంపిన విషయం దృష్టిలో ఉంచుకుని, ప్లాట్ నెంబరు.974, రోడ్ నెంబరు. 49, జూబ్లీహిల్స్, హైదరాబాద్ చిరునామాకు ఎలాంటి నోటీసుకు గాని లేదా రిజిస్టర్ పోస్టులుగా గాని ఇవ్వవద్దని, పిటిషనరులు భారత దేశంలో నివశించడ లేదని, పిటిషనరులు ఇంటిని ఓ బహుళ జాతి సంస్థ అయిన ఒరిక్స్ ఆటో ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ కు అద్దెకు ఇవ్వడం జరిగిందని, అందువల్ల 1వ పిటిషనరు 04-01-2020న తిరిగి హైదరాబాద్ జూబ్లీ హిల్స్ పోస్ట్ మాస్టర్ కు లేఖ రాశారు. పిటిషనరులు ఆ లేఖను బంజారాహిల్స్ లోని అసిస్టెంట్ పోలీసు కమిషనర్ దృష్టికి తీసుకురావాలన్న ఉద్దేశంతో ఆ లేఖను ఆయనకు వాట్సప్ చేస్తూ ఏ నోటీసులైనా సరే 1వ పిటిషనరుని ఈ–మెయిల్ కు పంపవలసిందిగా సూచించారు. ప్రధమ సమాచార నీవేదిక (ఎఫ్ఐఆర్) నెంబరు.488/2020 నమోదైన విషయం తెలుసుకున్న 1వ పిటిషనరుని జీపీఏ హోల్డర్ 28-02-2021నా అడ్వకేట్ ద్వారా జూబ్లీహిల్స్ పోలీసులను కలసి ఫిర్యాదు దారు

చేసిన ఆరోపణలన్నీ అసత్యాలని మరియు ఊహాజనిత అంశాలని పేర్కొంటూ పూర్తి వివరాలతో కూడిన ఆధారిత పత్రాలను జత చేసి 28-02-2021 తేదీన వివరణాత్మక నివేదన పత్రం సమర్పిస్తూ ఫిర్యాదును మూసివేయాల్సింది గాను మరియు తమ పైన తప్పుడు నేరారోపణలు చేసినందుకు ఫిర్యాదిదారు శ్రీమతి సుమన పరుచూరి పైన ప్రధమ సమాచార నివేదిక (ఎఫ్ఐఆర్) నమోదు చేయాల్సిందిగా 3వ మరియు 4వ దోష స్థాపితులను (కంటెంనార్స్) కోరారు. ఈ నివేదన పత్రం స్వీకరించడానికి గాని ఏవిధమైన రశీదును ఇవ్వడానికి గాని మూడవధికారి నిరాకరించారు. పిటిషనరుని జిపిఏ హోల్డర్ కు ఎలాంటి ప్రత్యామ్నాయం లేకపోవడంతో నివేదన పత్రాన్ని రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారాను మరియు కొరియర్ ద్వారాను 3వ దోష స్థాపితునికి (కంటెంనార్) పంపారు. దీనికి అదనంగా, 1వ పిటిషనరు అదే నివేదన పత్రాన్ని జూబ్లీ హిల్స్ పోలీసు స్టేషన్ లోని స్టేషన్ హౌస్ ఆఫీసర్, డిసిపి వెస్ట్ జోన్; ఏసీపీ బంజారా హిల్స్; అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, వెస్ట్ జోన్; నగర పోలీసు కమిషనర్, హైదరాబాద్; డిజిపి తెలంగాణ మరియు తెలంగాణ రాష్ట్ర హోమ్ శాఖ ప్రధాన కార్యదర్శికి ఈ-మెయిల్ చేశారు. 1వ పిటిషనరు నివేదన పత్రంలో పాటు వాట్సప్ మెసేజిలను కూడా 01-03-2021న బంజారా హిల్స్ ఏసీపీకి పంపాడు. దోష స్థాపితులు (కంటెంనార్స్) ఆ వాట్సప్ మెసేజిలు మరియు నివేదన పత్రం చదివారు. అయితే వారి నుంచి ఎలాంటి సమాధానం గాని, స్పందన గాని తెలియరాలేదు. ఎఫ్ఐఆర్ నెంబరు.488/2021ను కొట్టి వేయాలని కోరుతూ పిటిషనరులు క్రిమినల్ పిటిషన్ నెంబరు.3446/2021 దాఖలు చేశారు. దోష స్థాపితులు (కాంటెంనార్స్) హైదరాబాద్ నాంపల్లిలోని 13వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ముందు అభియోగ పత్రం (చార్జ్ షీట్) దాఖలు

చేయడంలో తొందరపాటుతో వ్యవహరించారు. అదే రోజు అది సి.సి.నెంబరు.5893/2021గా నమోదైంది. మహమ్మారి సమయంలో, వైహోహిక చట్టాలలో గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానం నిర్దేశించిన నియమ నిబంధనలను అనుసరించకుండా, దోష స్థాపితులు (కాంటెంనార్స్) ఉద్దేశ పూర్వకం గాను, మూర్ఖంగాను మరియు ఆలోచనా పూర్వకంగా తప్పుడు నివేదనల ఆధారంగా హైదరాబాద్ లోని 13వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ను బలవంతాన, తప్పుదోవ పట్టించి ఉత్తర్వులు జారీ అయ్యేలా కోర్టును మోసగించి 23-04-2021న పిటిషనరుల పైన చట్టవిరుద్ధం గాను మరియు గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానం అర్నేష్ కుమార్ (పైన వివరించిన1) కేసులో పేర్కొన్న నియమ నిబంధనలను ఉల్లంఘిస్తూ నాన్ బెయిల్ బుల్ వారంట్లు జారీ చేయించారు. భారతీయ శిక్షాస్మృతి (ఐపిసి) సెక్షన్ 498- డిపి చట్టంలోని సెక్షన్స్ 3 మరియు 4 రెడ్ విత్ ఆయుధముల చట్టంలోని సెక్షన్ 30 ప్రకారం ఈ సమస్త నేరాలను మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించబడుతుంది. చట్ట ప్రకారం నేర శిక్షాస్మృతి (సిఆర్పిసి) లోని సెక్షన్ 41-ఎ ప్రకారం గౌరవరనియా సర్వోన్నత న్యాయస్థానం సూచించిన నియమ నిబంధనలను పాటించకుండా ఇంకా పిటిషనరులు దోశస్థాపితులను (కంటెంనార్స్) ఇచ్చిన నివేదన పత్రాన్ని పరిగణనలోకి తీసుకోకుండా ఎఫ్ఐఆర్ నెంబరు.488/2020ను కొట్టివేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్ ముందస్తు ప్రతిని స్వీకరించిన పిమ్మట తప్పనిసరి అయినప్పటికి నోటీసు జారీ చేయకుండా దోశస్థాపితుల (కంటెంనార్స్) తొందర పాటుతో వ్యవహరిస్తూ పిటిషనరులు పరారీలో ఉన్నట్లు చూపిస్తూ అభియోగ పత్రం (చార్జ్ షీట్) దాఖలు చేశారు. దోషస్థాపితులు (కంటెంనార్స్) వినియోగించిన కార్య విధానం (మోడస్ ఆపరెండి) ప్రకారం శాసన ప్రక్రియ పూర్తిగా దుర్వినియోగ పూరితమైనదని

*విచారణకు హాజరయ్యేలా* తమను అనుమతించాలని పిటిషనరులు కోరారు. అయితే, అర్నేష్ కుమార్ కేసులో (పైన వివరించిన1) గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానం సూచించిన నియమ నిబంధనలను ఉల్లంఘిస్తూ దోష స్థాపితులు (కంటెంనార్స్) అవిశ్వసనీయ కారణాలతో, పిటిషనరులు పరారీలో ఉన్నట్లు పేర్కొంటూ ఉద్దేశ పూర్వకంగా 50 రోజుల తర్వాత అభియోగ పత్రం (చార్జ్ షీట్) దాఖలు చేశారు. పిటిషనరులు భారత దేశానికి తిరిగి వచ్చినప్పుడు వారిని అదుపులోని తీసుకునేందుకు క్రైమ్ నెంబరు. 742/2019లో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన 7 రోజుల్లోగా 1వ దోష స్థాపితులు (కంటెంనార్స్)' లుక్ అవుట్' నోటీసు జారీ చేశారు. అయితే ఎఫ్ఐఆర్ నెంబరు.488/2020 నమోదు చేయడంలో తిరిగి అదే కార్య విధానాన్ని (మోడస్ ఆపరెండి) అనుసరించారు. 07-10-2020 న ఎఫ్ఐఆర్ నంబరు.488/2020 నమోదు చేసిన విషయం గుప్తంగా ఉంచుతూ, పిటిషనరులకు గాని లేదా జెపిఏ హోల్డర్ కు గాని ఎటువంటి నోటీసు ఇవ్వకుండా 'లుక్ అవుట్ నోటీసు' జారీ *చేయడం జరిగింది. పిటిషనరులు* క్యాష్ పిటిషన్ ను దాఖలు చేసిన రెండురోజుల తర్వాత 4వ దోష స్థాపితుడు (కంటెంనార్) తొందరపాటుతో అభియోగ ప్రతం (చార్జ్ షీట్) దాఖలు చేసి పిటిషనరులు పరారీలో ఉన్నారంటూ తప్పుడు నివేదనలతో మేజిస్ట్రేట్ ద్వారా ఎన్.బి.డబ్ల్యులు పొందారన్నది పూర్తిగా అ వాస్తవమే కాకుండా శాసన ప్రక్రియ దుర్వినియోగ పరిచినట్లుగా స్పష్టమతువుతోంది. 4వ దోష స్థాపితుడు (కంటెంనార్) అభియోగ పత్రం (చార్జ్ షీట్)లో పిటిషనరులు బ్యాంకాక్ లో నివసిస్తున్నారని ప్రాధమికంగా నివేదించి తిరిగి మళ్లీ ఎ2 ఆ వాసం తనకు తెలియదని, ఆచూకీని గుర్తించ గానే ఆమెను నిర్బంధములోకి తీసుకుంటామని చెప్పారు. ఇది అభియోగ పత్రం (చార్జ్ షీట్) లో వాళ్ల క్లెయిమ్ లు అయదార్ధమని స్పష్టంగా బహిరంగ పరుస్తోంది. దోష స్థాపితులు

(కంటెంనార్స్) యస్.యల్.పి. (క్రిమినల్) నంబరు. 82/2020లో పార్టీలు ఆఫీసులో ఎ2 2వ పిటిషనరునిగా పేర్కొనడం జరిగింది. పిటిషనరులకు వ్యతిరేకంగా ఎల్.ఓ.సి. జారీ చేయడం మరియు ఎన్.బీ.డబ్ల్యులు కోరడం 1వ పిటిషనరుడిని, అనారోగ్యంతో బాధపడుతున్న వయో వృద్ధురాలైన అతని తల్లిని, వాళ్లు భారత దేశానికి వచ్చినప్పుడు ఎటువంటి విచారణ జరపకుండా మరియు నిజాయితీని నిరూపించుకోవడానికి వాళ్లకి ఎటువంటి అవకాశం ఇవ్వకుండా వాళ్లని కటకటాల వెనక్కి పంపాలని వాళ్ల ఉద్దేశం. దోష స్థాపితులు (కంటెంనార్) పిటిషనరుల ఆత్మగౌరవానికి భంగం కలిగించడమే కాక వాళ్ల వ్యక్తి గత స్వేచ్ఛను చివరి వరకు అణచివేస్తున్నారు. వాళ్లు తమ జన్మభూనిని స్వేచ్ఛగా సందర్శించాలనుకునే హక్కు పరిమితం చేయబడింది. భారత పౌరులుగా వాళ్ల రాజ్యాంగ హక్కును అత్యున్నత స్థాయిలో సహజ న్యాయ సూత్రాల నిబంధనలకు విరుద్ధంగా హరించబడింది. శ్రీమతి సుమనా పరుచూరికి అనుకూలంగా మేలైన ఆర్థిక లబ్ధి చేకూరలన్న దురుద్దేశంతో ఒత్తిడి తెచ్చే విధంగా దోష స్థాపితులు (కంటెంనార్స్) నిరంతరం పిటిషనరుల పైన 2019 నంవంబరు నుంచి ఒక దాని తరువాత ఒకటిలా అనేక తప్పుడు కేసులు దాఖలు చేయసాగారు. 14-11-2019న క్రైమ్ నెంబరు. 742/2019, 17-10-2020న క్రైమ్ నెంబరు.488/2020, మరియు 11-11-2020న క్రైమ్ నెంబరు.563/2020 నమోదయ్యాయి. 1వ పిటిషనరు మరియు అతని జీపీఏ హోల్డర్ పైన భారతీయ శిక్షాస్మృతి (ఐపిసి) 468, 471 సెక్షన్ల కింద అయితే ఇప్పటి వరకు ఒక్క కేసులో కూడ పిటిషనరులకు నోటీసులు ఇవ్వలేదు. అన్ని కేసులూ రహస్యంగా నమోదు చేయబడ్డాయి. సుమోటు రిట్ పిటిషన్ (సి) నెంబరు1/2020లో గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానం ఇన్ రీ (తిరిగి మళ్లీ): కన్ టే జియన్ ఆఫ్ కోవిడ్ 19 వైరస్ ఇన్ ప్రిజన్స్ పేరుతో 07-05-2021న అర్నేష్ కుమార్ కేసులో

(పైన వివరించిన1) సూచించిన నిమయ నిబంధనల ఉల్లంఘన కోర్టు ధిక్కరణగా పరిగణించబడడమే కాకుండా శాసన సంబంధిత చర్యలు కూడా గై కొనబడతాయని పునరుద్ఘటించింది. అందువల్ల, దోష స్థాపితులపైన (కంటెంనార్స్) కోర్టు ధిక్కారణ చట్టం 1971, సెక్షన్లు 10 నుండి 12 ప్రకారం చర్యలు తీసుకోవలసిందిగా అభ్యర్ధించారు.

3. ధిక్కరణ కేసును పవర్ ఆఫ్ ఆటార్నీ హోల్డర్ ద్వారా దాఖలు చేయిడానికి లేదని, మరియు అది గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానము జానకి వాష్ ద్యో భోజవాణి అండ్ అనదర్ వర్సెస్ ఇండస్ ఇండ్ బ్యాంక్ అండ్ అదర్స్ (2004 ఎ ఐ ఆర్ ఎస్ సి డబ్యు 7064 ) మరియు రమేశ్ **అండ్** అనదర్ వర్సెస్ శ్రీమతి లక్ష్మీ దేవి అండ్ అదర్స్ (మిసిలేనియిస్ ) క్రిమినల్ కేసు నెం.2161/2003 తేది 27.11.2003)

కేసులో రిపోర్టింగ్ కాని మధ్యప్రదేశ్ ఉన్నత న్యాయస్థానము వెలువరించిన తీర్పులు ప్రకారం అది విచారణార్హం కాదని ప్రతివాదులు దాఖలు చేసిన **కౌంటర్ అఫిడవిట్** లో పేర్కొన్నారు. ఇంకా, కౌంటర్ అఫిడవిట్ లో గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానము ఆర్నెష్ కుమార్ (పైన వివరించిన 1) కేసులో సదరు శాసన నిబంధన ప్రకారం, నోటీసు జారీ చేయడం గురించి వ్యవహరించింది కాని, నోటీసు ఇవ్వకుండా అభియోగపత్రం దాఖలు చేసీ విషయంలో కాదని పేర్కొన్నారు. పిటిషనరు బ్యాంకాక్, థాయ్ ల్యాండ్ లో

---

నివసిస్తున్న విషయం అంగీకరించినదే. వాళ్ళు పోలీసు దర్యాప్తును తప్పించుకుంటుండటంలో వాళ్ళ పైన “లుక్ అవుట్ ” నోటీసు జారీ అయింది. కోర్టుల్లో చట్టపరమైన చిక్కులు తప్పించుకోవడానికి, పిటిషనరులు కేసులు ఎదుర్కోవడానికి ముందుకు రాకుండా వాళ్లు అటార్నీ హోల్డర్ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నారు. క్రిమినల్ పిటిషన్ నెంబరు.3446/2021 తేది.14-06-2021లో ఈ కోర్టు కింది విధంగా చెప్పింది:

“సదరు వాస్తవాన్ని పరిగణలోకి తీసుకుని, ఇప్పటికే పోలీసులు దాఖలు చేసిన అభియోగ పత్రం (చార్జ్ షీట్) సి.సి.నెంబరు.5893/2021గా నమోదు కావడంతో పాటు దర్యాప్తు అధికారి పిటిషన్ దారులకు నాన్ బెయిల్ బుల్ వారంట్లు జారీ చేయాల్సిందిగా కోరడంతో, ఈ క్రిమినల్ పిటిషన్ లో తీర్పు వెలువరిస్తూ ప్రస్తుత పిటిషనరులను హైదరాబాద్ లోని 13వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ముందు హాజరు కావడానికి అనుమతిస్తూ తమ పైన జారీ కాబడిన ఎన్.డబ్ల్యులు, ఏమైనా ఉంటే, ఈ రోజు నుంచి నెల రోజుల లోపల ఉపసంహరించాల్సిందిగా అభ్యర్థిస్తూ దరఖాస్తును దాఖలు చేయడానికి అనుమతిస్తూ మరియు, ఆ తర్వాత వాళ్లు ఆ కోర్టు ముందు తదుపరి తేదికి తమకు విచారణ తేది తెలియలేదని చెప్పకుండా, హాజరు కావాలని తీర్పు వెలువరించారు. అయితే, ఎల్ఓసి జారీ అయిందని అది పెండింగులో ఉందని, లేదా సిసి నెంబరు.5893/2021లో వాళ్లపైన ఎన్.బి.డబ్ల్యు, ఏమైనా వుంటే, పెండింగులో ఉన్నాయన్న వైఖరితో ఆర్బిఐ పోలీసు స్టేషన్, ఇమ్మిగ్రేషన్ అధికారులు, లేదా ఏదైనా ఇతర

అధికార సంస్థ పిటిషనరులను అరెస్టు చేయరాదు.”

4. సదరు ప్రయోజనం పొందకుండా, పిటిషనరులు క్రిమినల్ పిటిషన్ నెంబరు.3446/2021 తేది.14-06-2021ను సవాలు చేస్తూ యస్ యల్ పి (క్రిమినల్) నెంబరు.4506/2021ని గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానంలో అదే విధమైన అంశాన్ని లేవనెత్తుతూ దాఖలు చేశారు. గౌరవరనియ సర్వోన్నత న్యాయస్థానం విషయాన్ని పరిగణలోకి తీసుకున్నందున, పిటిషనరులు ఈ కోర్టులో ఉన్న ప్రస్తుత కంటెంప్ట్ కేసులో అదే అంశాన్ని లేవనిత్తలేకపోయారు. పిటిషనరులకు ఉన్న ఏకైక పరిష్కార మార్గం గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానం ముందు ఎస్.యల్.పి.ని కొనసాగించడమే. ప్రతివాదులు కూడా ఈ అంశంపై కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేశారు. వాస్తవానికి కేసుకు సంబంధించి ఇప్పటి వరకు పిటిషనరులను అరెస్టు చేయలేదు. వారికి ఎటువంటి హాని జరగలేదు. 4వ ప్రతివాది కేసులో దర్యాప్తు అధికారి మరియు అభియోగ పత్రం (చార్జ్ షీట్) దాఖలు చేసిన అధికారి అభియోగ పత్రం (చార్జ్ షీట్) దాఖలు చేయడంలో గాని, కేసు దర్యాప్తులో గాని 1, 2,3, ప్రతివాదుల పాత్ర ఏమి లేదు. పిటిషనరులు క్వాష్ పిటిషన్ దాఖలు రెండు రోజుల తర్వాత, ప్రతివాది-పోలీసులు అభియోగ పత్రం (చార్జ్ షీట్) దాఖలు చేశారన్న పిటిషనరుల వాదనలో ఎటువంటి బలము లేదు. క్వాష్ పిటిషనులోని అభియోగ పత్రం (చార్ షీట్) సవాలు చేయడానికి పిటిషనరులను ఏదీ నిరోధించలేదు. ఎఫ్ఐఆర్ ను కొట్టివేయడానికి ఇష్టపడనందున, పిటిషనరులు ఎస్.ఎల్.పి. దాఖలు చేశారు మరియు అది గౌరవనీయ న్యాయస్థానం పరిశీలనలో ఉండగా పిటిషనరులు దర్యాప్తు సంస్థకు సహకరించకుండా, కోర్టులకు హాజరు కాకుండా, ప్రతివాది పోలీసు లపై అనాలోచిత ఆరోపణలు చేస్తున్నారు.

శాసన ప్రక్రియను దుర్వినియోగ పరచడం లాంటిదేమీ లేదని, ఈ కేసులో పిటిషనరులను ఇప్పటి వరకు అరెస్టు చేయనందున ప్రాసిక్యూషన్ విద్వేషా పూరితమైనదన్న ప్రశ్న తలెత్తదు. ప్రతివాది– పోలీసులకు సంప్రదించకుండా, తమకు విచారణావకాశం ఇవ్వలేదని ప్రతి వాదులను పిటిషనరులు నిందించలేదు. లుక్ అవుట్ నోటీసు జారీ చేయడాన్ని కోర్టు ధిక్కార విషయంగా పరిగణించడానికి లేదు మరియు ఆ విషయాన్ని వేరు ప్రొసీడింగులతో ప్రశ్నించడానికి పిటిషనరులకు పూర్తి స్వేచ్ఛ ఉంది. గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానం వెలువరించిన ఉత్తర్వులను ధిక్కారణ కిందకి వచ్చేలా ప్రతివాదులు ఉల్లంఘించలేదు. ఈ కేసు గురించి తెలిసిన తర్వాత కూడా పిటిషనరులు దర్యాప్తు అధికారి ముందు హాజరు కాకపోవడంతో వారు దాగుడు మూతలు ఆడుతున్నట్లు వాళ్ల దుర్వర్తన స్పష్టంగా బహిర్గతమవుతోంది. వాళ్ల గైర్హాజరీలో సదరు ఉత్తర్వులను అమలు పర్చడానికి నేర శిక్షాస్మృతి (సిఆర్‌పిసి)లోని సెక్షన్ 41–ఎ కింద నోటీసు ఇవ్వబడదు. న్యాయ వ్యవస్థ పట్ల, మరియు గౌరవనీయ న్యాయస్థానాల ఆదేశాల పట్ల ప్రతివాదులను అత్యున్నత గౌరవం ఉందని మరియు ఈ కోర్టు ఆదేశాలను అమలు పర్చడంలో తమ వంతు లోపం ఏదైనా ఉంటే భేషరతు క్షమాపణ కోరుతున్నామని భవిష్యత్తులో తమ విధినిర్వహణలో జాగురుకథతో ఉంటామని, ధిక్కార పిటిషన్ మూసివేయాలని కోరారు.

5. దోష స్థాపితులు (కంటెంనార్స్) దాఖలు చేసిన కౌంటర్ అఫిడవిట్ కు ప్రత్యుత్తరం (రిజాయిండర్) దాఖలు చేస్తూ దోష స్థాపితులు(కంటెంనార్స్) పిటిషనరుల నివేదన పత్రాన్ని ఉద్దేశపూర్వకంగా స్వీకరించకుండా నిరాకరించడం మరియు నోటీసు జారీ చేయకపోవడం ఇంకా వాళ్లకి పంపిన ఈ–మెయిల్, వాట్సప్ మెసేజీలను విస్మరించడం వాళ్ల వాళ్లని దొషులుగా పరిగణించాలని, మరియు పిటిషనరులు పరారీలో ఉన్నారని మరియు వాళ్ల

పైన ఎన్ బి.డబ్ల్యులు తప్పుగా జారీ చేశారని మరియు పిటిషన్ దారులకు వ్యతిరేకంగా 'లుక్ అవుట్ సర్క్యులర్' జారీ చేశారని వివరించారు. అంతే కాదు, లుక్ అవుట్ సర్క్యులర్ దురుద్దేశంతో జారీ చేయడంతో పాటు తప్పుడు సమాచారంతో ఎన్.బి.డబ్ల్యులు సేకరించడంతో పస్తుతం పలాయితులుగా పేరు పడిన పిటిషనరులు తమ సామాజిక వర్గాల్లో తీవ్ర అపకీర్తి పాలయ్యారు. పిటిషనరులు సమాజంలో గౌరవ మర్యాదలున్న కుటుంబం నుంచి వచ్చిన ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరు వాస్తవ్యులు. 2వ పిటిషనరు వయో వృద్ధురాలు మరియు మంచం పట్టిన సీనియర్ సిటిజన్. 2013 లో పెద్ద పేగు కాన్సర్ తో పెద్ద కొడుకు మరణానంతరం ఆమె ఆరోగ్యం క్షీణించింది. దోశస్థాపితులు (కాంటెంనార్స్) దౌరాజన్య పూరిత ప్రవర్తనతో పిటిషనరులపైన మరియు వారి కుటుంబ సభ్యుల పైన 2019 నెంబరు నుండి, 1వ పిటిషన్ దారు వేరు పడిన భార్య శ్రీమతి సుమన పరుచూరి ఆదేశాల మేరకు మరియు తనకు మేలైన ఆర్థిక లబ్ధి కోసం ఒత్తిడి ప్రభావంతో, అనేక బోగస్ కేసులు నమోదు చేశారు. 498-ఏ ఐపిసి నిబంధనలు ప్రకారం భర్త, అతని బంధువులపై జరిగిన వేధింపులకు వ్యతిరేకంగా అర్నేష్ కుమార్ కేసులో రక్షణ కల్పించారు. గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానం జారీ చేసిన పలు నియమ నిబంధనలను పాటించకుండా తప్పు చేసిన పోలీసు అధికారులను అడ్డుకోకుండా ప్రవర్తించిన దోష స్థాపితులను (కాంటెంనార్స్) కఠినంగా ప్రాసిక్యూట్ చేయాలని **కోరుతూ పిటిషన్** ను అనుమతించాల్సిందిగా అభ్యర్థించారు.

6. పిటిషనరుల తరపున అడ్వకేట్ – ఆన్ –రికార్డు కుమారి మొగిలి అనవేణికి ప్రాతినిధ్యం వహించే విద్యావంతుడైన సీనియర్ న్యాయవాది దిల్జత్ సింగ్ అహ్లువాలియా మరియు ప్రతివాదుల తరపున విద్యావంతుడైన న్యాయవాది శ్రీ శ్యామ్.ఎస్.అగర్వాల్ వాదనలను విన్నాము.

7. రికార్డులను పరిశీలించాము.

8. ధిక్కార కేసును పవరాఫ్ అటార్నీ హోల్డర్ సమర్పించడానికి లేదన్న ప్రతివాదుల తరపున విద్యావంతుడైన న్యాయవాది వాదనకు సంబంధించి ఈ కోర్టు క్రిమినల్ పిటిషన్ నంబరు.222/2021లో 1వ పిటిషనరుకు సంబంధించి, జక్కాకిరణ్ రెడ్డి (జీపీఏ హోల్డర్) పిటిషనరు తరపున అభియోగం నెరపడానికి సామర్ధుడని పేర్కొంది. గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానం ఎ.సి.నారాయణ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర అండ్ అనదర్ [2014 (1) యస్ సిసి 790) కేసులో పవరాఫ్ అటార్నీ హోల్డర్ కి గనక వ్యక్తిగతంగా పరిచయం ఉన్న పక్షంలో అభియోగం కొనసాగించవచ్చని స్పష్టంగా పేర్కొంది. 1వ పిటిషనరుని జిపిఏ హోల్డర్ ప్రస్తుత ధిక్కార కేసు వాస్తవాలతో తనకు వ్యక్తిగత పరిచయం ఉందని నిర్దిష్టంగా పేర్కొన్నాడు. **అందువల్ల ఈ విషయంలో ప్రతివాదుల తరపున విద్యావంతుడైన న్యాయవాదిలో** ఎలాంటి వాదన యోగ్యత నాకు కనిపించలేదు.

9. ఈ కేసులో పరిశీలించాల్సిన మరో సంక్షిప్త ప్రశ్న ఏమిటంటే నేర శిక్షాస్మృతి (సిఆర్‌పిసి)లోని సెక్షన్ 41-ఎ ప్రకారం నోటీసు జారీ చేయకపోవడం లేక లుక్ అవుట్ సర్క్యులర్ జారీ చేయడం లేక నేర శిక్షాస్మృతి (సిఆర్‌పిసి) లోని సెక్షన్ 41-ఎ కింద నోటీసు జారీ చేసే ముందు పిటిషనరులకు వ్యతిరేకంగా మూర్ఖంగా ఎన్ బి డబ్ల్యులను కోరడం గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానం అర్నేష్ కుమార్ కేసులో (పైన వివరించిన1) నిర్దేశించినట్టు న్యాయోల్లంఘన కిందకు **వస్తుందా అనేది** పరిశీలించాల్సి ఉంది.

10. పైన పేర్కొన్న అంశం పరిశీలించడానికి నేర శిక్షాస్మృతి (సిఆర్‌పిసి)లోని సెక్షన్ 41-ఎని పేర్కొనడం ఆవశ్యకం. అది ఈ కింది

విధంగా ఉంది:

“**41.ఎ.పోలీసు** అధికారి ముందు హాజరు నోటిసు.

(1) సెక్షన్ 41, సబ్‌- సెక్షన్ (1) నిబంధనల ప్రకారం ఒక వ్యక్తిని అరెస్టు చేయాల్సిన అవసరం లేని అన్ని కేసులలో ఏ వ్యక్తికి వ్యతిరేకంగా సహేతుకమైన ఫిర్యాదు చేయబడినా, లేక విశ్వసనీయ సమాచారం అందినా, లేక అతను ఒక నేరానికి పాల్పడినట్లు సహేతుకమైన అనుమానం ఉన్నా, ఆ వ్యక్తి తన సమక్షంలో లేదా నోటీసులో నిర్ధేశించబడిన స్థలంలో హాజరు కావాల్సిందిగా పోలీసు అధికారి నోటీసు జారీ చేయవలెను.

---

[3] 2014 (11) ఎసీసి 790

(2) అటువంటి నోటిసు ఎవరికైనా జారీ చేయబడినపుడు నోటిసు నిబంధనలను పాటించడం ఆ వ్యక్తుల బాధ్యత.

(3) అటువంటి వ్యక్తి నోటిసు నిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తే నోటీసులో పేర్కొన్న

> నేరానికి సంబంధించి పోలీసు అధికారి అతన్ని అరెస్టు చేయాలని అభిప్రాయ పడితే తప్ప అతన్ని అరెస్టు చేయరాదు.
>
> (4) అటువంటి వ్యక్తి ఏ సమయంలోనైనా నోటిసు నిబంధనలను పాటించడంలో విఫలం అయినా లేదా తన్ను తాను గుర్తించడానికి ఇష్టపడనపుడు, పోలీసు అధికారి, ఈ విషయంలో సమర్ధ న్యాయస్థానం ద్వారా జారీ చేయబడిన ఆదేశాలకు లోబడి, నోటీసులో పేర్కొన్న నేరానికి అతనిని అరెస్టు చేయవచ్చు.

11. ఆవిధంగా నేర శిక్షాస్మృతి (సిఆర్‌పిసి) లోని సెక్షన్ 41 (1) నిబంధనలు ప్రకారం వ్యక్తిని అరెస్టు చేయాల్సిన అవసరం లేని అన్ని కేసులలోను మరియు తన ముందు హాజరు కావాలని నిందితుడిని ఆదేశిస్తూ నోటిసు జారీ చేయడం పోలీసు అధికారికి తప్పనిసరి మరియు అది, సహజ న్యాయ సూత్రాల మౌలిక నిబంధన.

12. అర్నేష్ కుమార్ కేసులో (పైన వివరించిన1) నేర శిక్షాస్మృతి (సిఆర్‌పిసి) లోని సెక్షన్ 41–ఎ నిబంధనను పరిశీలిస్తూ ఈ విధంగా పేర్కొంది:

> " నేరా శిక్షాస్మృతి (సిఆర్‌పిసి) లోని సెక్షన్ 41(1) ప్రకారం ఒక వ్యక్తిని అరెస్టు చేయనవసరం లేని అన్ని కేసులలో, ఒక నిర్ధిష్ట ప్రదేశంలో మరియు సమయంలో తన ముందు

హాజరు కావాలని నిందితుడిని ఆదేశిస్తూ పోలీసు అధికారి నోటిసు జారీ చేయాల్సి ఉంటుందని పైన పేర్కొన్న నిబంధన స్పష్టం చేస్తోంది మరియు అటువంటి నిందితుడు నోటీసు నిబంధనలను అమలు పరచినట్లయితే, అతన్నిఅరెస్టు చేయరాదని, ఒకవేళ అతన్ని అరెస్టు చేయాలని పోలీసు అధికారి అభిప్రాయపడినట్లయితే అందుకు కారణాలు నమోదు చేస్తే తప్ప అతన్ని అరెస్టు చేయరాదు. ఈ దశలో కూడా, అరెస్టు కు ఉద్దేశించిన నేర శిక్షాస్మృతి (సిఆర్‌పిసి )లోని సెక్షన్ 41 ప్రకారం ముందుగా జరుపవలసిన షరతు అమలు పర్చాలి మరియు పైన పేర్కొనబడినట్లుగా మేజిస్ట్రేట్ అదే పరిశీలినకు లోబడి ఉండాలి.

మేజిస్ట్రేట్ నుంచి ఎలాంటి ఉత్తర్వు లేకుండా మరియు వారంట్ లేకుండా నిందితుడిని అరెస్టు చేయడానికి పోలీసు అధికారికి అధికారం ఇచ్చే నేరాశిక్షాస్మృతి (సిఆర్‌పిసి) లోని సెక్షన్ 41 నిబంధనలను నిశితంగా అమలు చేసే, ఉద్దేశపూర్వకంగా లేదా అవివేకంతో పోలీసు అధికారులు చేసిన తప్పును తిప్పికొట్టడం జరుగుతుందని, ముందస్తు జామీను మంజూరు

కోసం కోర్టులో దాఖలు చేసే కేసుల సంఖ్య గణనీయంగా తగ్గుతుందని మేము భావిస్తున్నాము. ఇంతే కాదు, కేసు డైరీలో అరెస్టును అమలు పర్చుడానికి నేర శిక్షాస్మృతి (సిఆర్‌పిసి) సెక్షన్ 41లోని అన్ని లేదా చాలా కారణములను యాంత్రికంగా తిరిగి చూపడాన్ని నిరుత్సాహ పరచడంతో పాటు నిలిపి వేయాలని మేము నొక్కి చెప్పదలచుకున్నాము.

మేజిస్ట్రేట్ యాదృచ్ఛికంగా,యాంత్రికంగా నిర్బంధాన్ని ఆమోదించకుండా పోలీసు అధికారులు నిందితులను అనవసరంగా అరెస్టు చెయకుండా ఉండడాన్ని స్థిరపరచలని ఈ తీర్పులో మా ప్రయత్నం. మా ప్రయత్నం పైన మేము గమనించిన విషయాలను నిర్ధారించేందుకు మేము ఈ క్రింది సూచనలను చేయడమైనది.

(1) (1) భారతీయ శిక్షాస్మృతి (ఐపిసి) సెక్షన్ 498-ఎ కింద కేసు నమోదు అయినప్పుడు స్వతస్సిద్ధంగా అరెస్టు చేయవద్దని, కానీ తప్పనిసరిగా అరెస్టు చేయాల్సిన అవసరముందని భావించిన పక్షంలో పైన

పేర్కొన్న నేర శిక్షాస్మృతి (సిఆర్‌పిసి) ప్రవాహం లోని సెక్షన్ 41 కింద పూర్తి సంతృప్తి చెందితే తప్ప అరెస్టు చేయరాదని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తమ తమ పోలీసు అధికారులకు ఉత్తర్వులు ఇవ్వాలి.

(2) పోలీసు అధికారులందరికి సెక్షన్ 41(1) (బి)(ii) కింద నిర్ధిష్ట ఉప నిబంధనలతో కూడిన చెక్ లిస్ట్ అందించాలి.

(3) (3) పోలీసు అధికారి సరైన రీతిలో దాఖలు చేసిన చెక్ లిస్ట్ కు పంపాలి మరియు అరెస్టు అవసరమైన కారణాలు ఇంకా విషయాలను సమర్పించాలి, తదుపరి నిర్బంధం కోసం మేజిస్ట్రేట్ ముందు నిందింతులను పంపించే/హాజరు పరిచే సమయంలో.

(4) నిందితుడిని నిర్బంధించేటప్పుడు మేజిస్ట్రేట్ పైన పేర్కొన్న నిబంధనల ప్రకారం పోలీసు అధికారి సమర్పించిన నివేదికను పరిశీలించాలి మరియు అతను సంతృప్తి చెందిన కారణాలను నమోదు చేసిన తరువాత మాత్రమే మేజిస్ట్రేట్ నిర్బంధానికి అధికారం కలిగిస్తారు.

(5) నిందితుడిని అరెస్టు చేయకూడదనే నిర్ణయాన్ని, కేసు ప్రారంభించిన తేది నుండి

రెండు వారాలలోపు మేజిస్ట్రేట్ కు ఒక ప్రతితోపాటు పంపించాలి. దీనిని జిల్లా పోలీసు సూపరిటెండెంట్ లిఖిత పూర్వక కారణాల కోసం పొడిగించవచ్చు.

(6) నేర శిక్షాస్మృతి (సిఆర్‌పిసి) లోని సెక్షన్ 41 ఎ ప్రకారం హాజరు నోటీసు కేసు ప్రారంభించిన తేది నుండి రెండు వారాల లోపు నిందితుడికి జారీ చేయాలి, దీనిని జిల్లా పోలీసు సూపరిటెండెంట్ లిఖిత పూర్వక కారణాల కోసం పొడిగించవచ్చు.

(7) పైన పేర్కొన్న ఆదేశాలను పాటించకపోతే, సంబంధిత పోలీసు అధికారాలను శాఖ సంబంధి చర్యలకు బాధ్యత వహించడంతో పాటు, వారు కోర్టు ధిక్కారణకు పాల్పడినందుకు ప్రాదేశిక అధికార పరిధి కలిగి ఉన్న హైకోర్టు ముందు కూడ శిక్షకు గురవుతారు.

(8) సంబంధిత జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ పైన పేర్కొన్న కారణాలను నమోదు చెయకుండా నిర్బంధాన్ని ఆమోదిస్తే తగు విధంగా హైకోర్టు శాఖపరమైన చర్యలకు ఉపక్రమిస్తుంది.

పైన పేర్కొన్న ఆదేశాలు ప్రస్తుతం ఉన్న కేసుతో పాటు, భారతీయ శిక్షాస్మృతి (ఐపిసి) సెక్షన్ 498-ఎ లేదా వరకట్న నిషేధ చట్టం సెక్షన్ 4 కింద ఉన్న కేసులకు మాత్రమే వర్తించడమే కాకుండా 7 సంవత్సరాలకు లేదా అంతకు తక్కువ లేదా 7 సంవత్సరాలకు పొడిగించబడే; జరిమానా లేక జరిమానా లేకుండా శిక్షల నేరాలకు కూడా వర్తిస్తుంది.

13. అర్నేష్ కుమార్ కేసు (పైన వివరించిన 1) లోని మార్గదర్శకాల్లోని కీలకాంశం ఏమిటంటే పోలీసు అధికారులు అనవసరంగా ఎవరిని అరెస్టు చేయరాదు మరియు మేజిస్ట్రేట్లు ఏ వ్యక్తిని యాంత్రికంగా రిమాండ్ చేయదు. అనవసరమైన అరెస్టుల్ని నివారించేందుకు 1, 2, 3, మార్గదర్శకాలు నిర్దేశించబడ్డాయి. ఏదైనా యాంత్రిక రిమాండ్ కు విరుద్ధంగా 4వ మార్గదర్శకం నిర్ధేశించబడింది. ఏదైనా యాంత్రిక రిమాండ్ కు విరుద్ధంగా 4వ మార్గదర్శకం నిర్ధేశించబడింది. పోలీసు సూపరింటెండెంట్ లిఖిత పూర్వకంగా నమోదు చేయాల్సిన కారణాల కోసం గడువు పొడిగించకపోతే, అరెస్టు చేయకూడదని పోలీసు అధికారి నిర్ణయం తీసుకుని 14 రోజుల్లోగా మేజిస్ట్రేట్ కు తెలియజేయాలని 5వ మార్గదర్శకం నిర్ధేశిస్తోంది. నేర శిక్షాస్మృతి (సిఆర్‌పిసి) లోని సెక్షన్ 41 కింద కేసు దాఖలైన రెండు వారాల్లోగా సదరు గడువు పొడిగించి పక్షంలో నోటీసు ఇవ్వాలని, 6వ మార్గదర్శకత్వం నిర్దేశిస్తోంది.

పైన పేర్కొన్న మార్గదర్శకాలను ఉల్లంఘించినందుకు ఒక పోలీసు అధికారికి ధిక్కారపు పరిణామాలను 7వ మార్గదర్శకత్వం వివరిస్తోంది మరియు కారణం లేకుండా రిమాండుకు అధికారం ఇచ్చే మేజిస్ట్రేట్ పైన శాఖపరమైన చర్యల పరిణామాలను 8వ మార్గదర్శకత్వం వివరిస్తుంది. అందువల్ల, 7వ మార్గదర్శకం ప్రకారం కోర్టు ధిక్కరణ కోసం బహిర్గతం చేయబడిన 6వ మార్గదర్శకం ప్రకారం 07-01-2020నా కేసు విచారణ ప్రారంభమైన తేది నుండి రెండు వారాలలోపు నేర శిక్షాస్మృతి (సిఆర్‌పిసి) లోని సెక్షన్ 41-ఎ కింద నోటీసులు పంపేలా దోష స్థాపితులు (కాంటెంనార్స్) చూడవల్సిన అవసరముంది.

14. ప్రస్తుత కేసులో పిటిషన్ దారులు కూడా 28-02-2021 న దోష స్థాపితులకు (కంటెంనార్స్) ఈ కింద్రి విధంగా వినతి పత్రం ఇచ్చారు :

> " నా తరపు నుండి మీకు అవసరమైన ప్రమాణ పత్రీకరణలన్న సమర్పించడానికి మా న్యాయవాది అందుబాటులో ఉన్నారని మీకు స్పష్టమైన అవగాహన కల్పించడానికి మరియు మీ వైపు నోటీసులు మొదలైనవి జారీ చేయడానికి నా ఈ మెయిల్ ఐడిని మీ వైపు నుండి పంచుకున్నాను. (వినోద్ రెడ్డి 1972 @ జీమెయిల్.కామ్). నా జీపీఏ శ్రీ జక్క కిరణ్ రెడ్డి గారు కూడా నా తరపున ఏదైనాప్రమాణ పత్రీకరణలను అందించడానికి, మీ కార్యలయం నుండి మీకు బాగా తెలిసిందే.. ఎలాంటి నోటీసులైనా స్వీకరించడానికి, నేను మీ కనికరంతో ఎప్పుడు అవసరమనుకుంటే

అప్పుడు విచారణకు సహకరించేందుకు 24/7

సన్నద్ధమైయున్నాను. ”

15. అనుగామి (ట్రాకింగ్) నివేదిక ప్రకారం (ముఖ్యమైన పత్రాల్లోని అనుబంధం పి13, పేజీ నెంబరు 84) సదరు నివేదికను 3వ, 4వ దోష స్థాపితులు (కాంటెంనార్స్) స్వీకరించడమే కాకుండా సదరు నివేదిక ప్రతిని అనుబంధం పి14 ప్రకారం 1వ, 2వ దోష స్థాపితులకు (కాంటెంనార్స్) ఈ మెయిల్ ద్వారా పంపబడింది. పిటిషనుకు జత పరచిన అనుబంధం పి15 ద్వారా 2వ దోష స్థాపితునికి (కాంటెంనార్స్) కూడా వాట్సప్ ద్వారా తెలియ పరచడం జరిగింది. అందువల్ల, పిటిషనరులకు లేదా 1వ ప్రతివాది జిపిఏ హోల్డర్ కు ప్రతివాదులు ఏదైనా ఈ మెయిల్ జారీ చేసి పిటిషనరులను వారి ముందు హజరు కావాలని కోరవచ్చు. పిటిషనరులు కూడా గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానంలో ఎస్.యల్.పి దాఖలు చేసి అందులో తమ చిరునామా తెలియ జేయడంతో దర్యాప్తు అధికారి పిటిషన్ దారులకు వ్యతిరేకంగా ఎల్.ఓ.సి. లేదా ఎన్.బి.డబ్ల్యులను జారీ చేయాలని కొరదానికి ముందు పిటిషనరులకు నోటీసు జారీ చేసి ఉండాల్సింది.

ఎన్.బి.డబ్ల్యును పొందడం, నేర శిక్ష స్మృతి (సిఆర్పిసి) లోని సెక్షన్ 41-ఎ కింద పిటిషనరులకు నోటీసు జారీ చెయకుండా ఎల్.ఓ.సి. జారీ చేయడం వంటి బలవంతపు చర్యలను ప్రతివాదులు ప్రారంభించడం అర్నేష్ కుమార్ కేసు ( పైన వివరించిన-1) మరియు గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానం మార్గదర్శకాలను ఉల్లంఘించడం కిందకు వస్తుంది. అందువల్ల కోర్టు ధిక్కారణకు పాల్పడినందుకు గాను వారు శిక్షార్హులు.

16. కోర్టు ధిక్కార చట్టంలోని సెక్షన్ 2(బి) కింద 'సివిల్ ధిక్కారము' అనగా ఒక న్యాయస్థానం యొక్క ఏదైనా తీర్పు, ఆదేశం, ఉత్తర్వు, రిట్ లేదా ఇతర ఆదేశికను బుద్ధి పూర్వకముగా పాటించకుండుట, లేక ఒక న్యాయస్థానమునకు ఇచ్చిన వచనమును బుద్ధి పూర్వకముగా ఉల్లంఘించుట అని అర్ధము. 'విల్ ఫూల్' అనగా స్వచ్ఛంధంగా మరియు ఉద్దేశపూర్వకంగా ఏదేని పనిచేయడం లేదా ఆ పనిని విడిచిపెట్టడం మరియు చట్టం నిషేధించిన దానిని ఒక నిర్ధిష్టమైన ఉద్దేశంతో చేసే చర్య లేక చట్టం నిర్ధేశించిన పనిని ఒక నిర్ధిష్టమైన ఉద్దేశంతో ఎగ్గొట్టడం, అంటే, చట్టం పట్ల అవిధేయత ప్రకటించడం లేదా నిరాదరించడం. కోర్టు ధిక్కారణ చట్టంలోని సెక్షన్ 12 అవిధేయతని సూచిస్తుంది. కోర్టు ఆదేశాలు ఉద్దేశ పూర్వకంగా ఉండడమే కాక సదరు ఉల్లంఘన కోర్టు యొక్క నిర్ధిష్ట ఉత్తర్వు లేక ఆదేశానికి అనుగుణంగా ఉండాలి. ప్రస్తుత కేసులో, దోష స్థాపితులు (కాంటెంనార్స్) అర్నేష్ కుమార్ కేసులో గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల ప్రకారం కేసు ఆరంభ తేది నుండి రెండు వారాల్లోగా నిందితునికి నేర శిక్షాస్మృతి (సిఆర్‌పిసి) లోని సెక్షన్ 41-ఎ ప్రకారం హాజరు కావాలని నోటీసు ద్వారా జారీ చేసిన ఆదేశాలను ఉల్లంఘించారు. న్యాయపరిపాలన న్యాయ వ్యవస్థపై ప్రజల విశ్వాసానికి భంగం కలిగించే రీతిలో ఉల్లంఘించిన వారు తప్పక శిక్షించబడాలి, ఎటువంటి నడవడి పునరావృతం కాకుండా ప్రజా విశ్వాసం పైన పడే ప్రతికూల ప్రభావం నివారించబడాలి. కోర్టు ఆదేశాలను అమలు పరచడమే కాక న్యాయాధిక్యాన్ని అనుసరించేలా ధిక్కారణ చర్యలనేవి ఉంటాయి. గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలకు ప్రతి ఒక్కరూ కట్టుబడి **ఉండాలి మరియు** సంబంధితులంతా కచ్చితంగా పాటించాల్సి ఉంటుంది.

17. పిటిషనరులకు ఎటువంటి నోటీసులు జారీ చేయకుండా, వారి నిజాయితిని నిరూపించుకోవడానికి అవకాశం ఇవ్వకుండా, వారిని ప్రశ్నించకుండా వాళ్లకు వ్యతేరేకంగా ఎన్.ఓ.సి లేక ఎన్.బి.డబ్ల్యులు జారీ చేయడం గౌరవనీయ *సర్వోన్నత* న్యాయస్థానం జారీ చేసిన మార్గదర్శకాలను ప్రతివాదులు ఉల్లంఘించడం కిందకు వస్తుందని అందువల్ల వారు ఉద్దేశపూర్వకంగా సర్వోన్నత న్యాయస్థానం తీర్పును ఉల్లంఘించినట్లేనని, ఆవిధంగా కోర్టు ధిక్కారణకు పాల్పడినందుకు వాళ్లు శిక్షకు పాత్రలవుతారని మేము ఉద్ఘాటిస్తున్నాము.

18. 4వ ప్రతివాది క్రైమ్ నెంబరు.488/2020లో దర్యాప్తు అధికారిగా ఉన్నందున, మరియు అతను ఉద్దేశపూర్వకంగా, మూర్ఖంగా పిటిషనరులు సమర్పించిన వినతిని గుప్తంగా ఉంచడం మరియు వారికి నోటీసులు ఇవ్వకపోడవం ఇంకా పిటిషన్ దారులు పరారీలో ఉన్నారని, మరియు వారికి వ్యతిరేకంగా ఎన్.బి.డబ్ల్యులను జారీ చేయడం జరిగిందంటూ మేజిస్ట్రేట్ కు అనుచితంగా తెలియ జేయడం ద్వారా అతను శిక్షార్హుడు. 3వ ప్రతివాది పోలీసు స్టేషన్ అధికారి. అతని నేతృత్వంలో 4వ ప్రతివాది దర్యాప్తు నిర్వహించారు. 2వ ప్రతివాది లుక్ అవుట్ సర్క్యులర్ ను పంపిన అధికారి. 1వ ప్రతివాది అర్నేష్ కుమార్ కేసులో (పైన వివరించిన1) తీర్పుననుసరించి పిటిషనరులకు నేర శిక్షాస్మృతి (సిఆర్‌పిసి) లోని సెక్షన్41-ఎ కింద నోటీసు జారీ చేయబడిందా లేదా అన్నది ధృవీకరించుకోకుండా పిటిషనరులకు వ్యతిరేకంగా లుక్ అవుట్స్ సెర్క్యులర్ జారీ చేశారు మరియు సదరు అధికారులు తమకు పిటిషన్ దారులు పంపిన ఈ మెయిల్స్, వాట్సప్ సందేశాలను ఉద్దేశ పూర్వకంగా విస్మరించారు. ప్రతివాదులందరికీ నాలుగు (4) వారాల జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ.2000/- చొప్పున జరిమానా

విధిస్తూ తీర్పు వెలువరించబడమైనది. ప్రతివాదుల పైన విధించిన జైలు శిక్ష ఆరు (6) వారాల పాటు తాత్కాలికంగా నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేయడమైనది మరియు పిటిషనరులు ఒక్కొక్క దోష స్థాపితునికి **(కాంటెంనార్) రోజుకు** రూ.200/- చొపు న నాలుగు (4) వారాలలో చెల్లించాలని ఆదేశించడమైనది.

**19.** అర్నేష్ కుమార్ వర్సెస్ స్టేట్ ఆఫ్ బిహార్ (పైన వివరించిన1) కేసులో గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానం జారీ చేసిన మార్గదృకాలను ఉల్లంఘిచినందుకు ప్రతివాదులపై హైదరాబాద్ నగర్ పోలీసు కమిషనర్, తెలంగాణ రాష్ట్ర హోంశాఖ ప్రధాన కార్యదర్శి క్రమ శిక్షణా చర్యలు చేపడతారు.

20. తదనుసారం, పైన సూచించిన విధంగా, ధిక్కారణ కేసు అనుమతించడమైనది. వివిధ పిటిషన్లు ఏమైనా పెండింగులో ఉన్నట్లయితే, అవి మూసివేయబడతాయి.

న్యాయమూర్తి డాక్టర్ జి.రాధా రాణి

జూన్ 06,2022